



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 201 ఆదివారం 2 నవంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts








2లో



# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- 9 మంది మృతి..పలువురికి గాయాలు

ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు

క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స

ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ



**రాయ్‌పూర్, నవంబర్ 01:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ మిగతా2లో...

## ఎన్డీయేవి విభజన రాజకీయాలు

సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు



**పాట్నా, నవంబర్ 01:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మిగతా2లో...

## కారు షెడ్డుకు పోయింది...

●బిల్లా రంగాలు ఆటో ఎక్కారు ●బోరబండలో సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్



**హైదరాబాద్,నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

మిగతా2లో...



2లో

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

- అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన
- ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు
- మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి మిగతా2లో...



## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందు నుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు.

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం - ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర - బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం - కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్



**హైదరాబాద్,నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి

**హైదరాబాద్, నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

**శ్రీకాకుళం, నవంబర్1 (జర్నలిస్ట్ వార్త)::** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ యశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

## కాంగ్రెస్ అభయహస్తం కాదు...భస్మాసుర హస్తం

**● జూబ్లీహిల్స్ ప్రచారంలో ఎంపి రఘునందన్**



**హైదరాబాద్,నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** అభయ హస్తం మేనిఫెస్టోలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తాం అన్నారు.. ప్రజా దర్బార్ నిర్వహించడానికే కాంగ్రెస్ కు చేతకాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ అవినీతి రూ. లక్ష కోట్లు కక్కిస్తాం అన్నారు..? ప్రజలకు పంచుతాం అన్నారు..? ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించిన మొత్తం డబ్బు ఎంతో..? ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 111 వెనక లక్షల కోట్ల కుంభకోణం అన్నారు.. అది ఏమైందో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ 30 శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రస్తుతం ఎంత కమిషన్ నడుస్తుంది ముఖ్యమంత్రి చెప్పాలి? అని నిలదీశారు. కాంగ్రెస్ అభయ హస్తం కాదు.. అది భస్మాసుర హస్తమని జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మానిఫెస్టోలో మొదటి పేజీనే అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రం ఒక్క నియోజక వర్గంలో గంటేడు జాగా స్మశాన వాటిక కు ఇవ్వలేదన్నారు. కానీ షేక్ పేట్‌లో కబ్రస్థాన్‌కు ఆగమేఘాల మీద లాండ్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని కబ్రస్థాన్ లో పెట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.. కంటోన్మెంట్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు ఇచ్చారని ముఖ్యమంత్రి చెబుతున్నారని చెప్పారు.. అవి ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరి కోసం ప్రచారం చేస్తుంది.. జూబ్లీహిల్స్ ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్డీయేవి విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహద పడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**హైదరాబాద్,నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# కారు షెడ్డుకు పోయింది...

(మొదటి పేజీ తరువాయి)

పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎంఅన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డల కు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.

# పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక

**● గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్1 (జర్నలిస్ట్ వార్త)::** ఇందిరమ్మ ఇల్లు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలంగాణ గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్‌లో పర్యటించిన మంత్రి.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పదేళ్ల పాలనలో జూబ్లీహిల్స్‌లో భారాస ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించలేక పోయిందని ఆరోపించారు. తమ అభ్యర్థి నవీన్‌కుమార్‌ను గెలిపిస్తే.. మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. భాజపా, భారత రాష్ట్ర సమితిలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

# రోడ్లకు మరెమత్తులు చేయించిన ఎమ్మెల్యే




**రాయపర్తి/నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి వెల్లె రహదారి ఇటివల మొంథా తుపాన్ ప్రభావానికి పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, స్థానికులతో రోడ్డు మార్గాన్ని జెసిబి సహాయంతో ట్రాక్టర్లతో మొరం మట్టిని పోయించి రోడ్డు మరమ్మత్తులు చేయించారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,మండల ఏస్సీ సేల్ అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్,పెరికేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు,బండి కుమార్,మునవత్ రవి, సేనాధిపతి,గణేష్ కుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను,రఘు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి చేయూత




**రాయపర్తి/నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ గిద్దె రేణుక భర్త గిద్దె యాకయ్య అనారోగ్యంతో హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధిక సహాయం అందించి చేయుతనిచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు ఆశ్రఫ్ పాషా, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, ల్యాదేళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ విజయమ్మ



**నర్సంపేట/నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్ కుమార్తె డాక్టర్ ప్రియాంకా పటేల్ మణి రాహుల్ తో శనివారం దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జీబీఆర్ ఫంక్షన్స్ హాల్లో వివాహం జరిగింది. ఈ వివాహా మహోత్సవానికి వైఎస్ విజయమ్మ హాజరై వదూవరులను ఆశీర్వదించారు

# ఘనంగా టిడిపి నేత కుమార్తె వివాహా వేడుకలు



**ఖమ్మం బ్యూరో/నవంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):**మధిరలో టిఎన్టియుసి రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి భాస్కరరావు కుమార్తె వివాహం ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది, ఈ వివాహానికి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అనంతరం ఖమ్మం జిల్లా టీడీపీ నేతలు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, కొండబాల కరుణాకర్, రాజ రాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్ గడిపుడి వెంకటేశ్వరరావు, రావుట్ల సత్యనారాయణ, తదితర తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# సింగరేణి సత్తుపల్లి జి ఎం గా చింతల శ్రీనివాస్



**సత్తుపల్లి/నవంబర్ 01(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి జే వి ఆర్ ఓ సి లో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ నియామకానికి తెరపడింది. శుక్రవారం సత్తుపల్లి ఏరియాకు జనరల్ మేనేజర్ ను నియమిస్తూ సంస్థ చైర్మన్ బలరాం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా శనివారం సింగరేణి సత్తుపల్లి జిఎం ఏరియా కార్యాలయంలో చింతల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ గా విధులలో చేరారు. ఈ సందర్భంగా జలగం వెంగళరావు,కిష్టారం గనుల సిబ్బంది జనరల్ మేనేజర్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం జే.వి.యర్ ఓసి లోని అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియా ను అధికారులు, కార్మికుల సమిష్టి కృషితో శ్రమించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. యూనియన్ నాయకుల అభ్యర్థనలు స్వీకరించి కార్మికుల ప్రయోజనాలను నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టారం ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, జే వి ఆర్ ఓ సి ఎస్ ఓ ఎం బి రాజేశ్వరరావు, జే.వి.యర్ ఓ.సి. పి ఈ. శ్రీనివాస్, మేనేజర్ ఆపరేషన్ కళ్యాణ్ రామ్, సి.హెచ్.పి ఇన్చార్జి సోమశేఖర్, కిష్టారం ఓసి మేనేజర్ రామకృష్ణ, జే.వి.ఆర్ ఓసి సంక్షేమ అధికారి దేవదాసు, కిష్టారం ఓసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, యూనియన్ ప్రతినిధులు సముద్రాల సుధాకర్, ఎం.డి రజాక్, తీగల క్రాంతి, నరసింహారావు, అధికారులు, కార్మికులు, యూనియన్ ప్రతినిధులు,ఆఫిస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు నర్సంపేట డిగ్రీ కళాశాల ముందడుగు

## క్యాంపస్ ఎకో బజార్‌లో విద్యార్థుల సృజనాత్మకత ఆకట్టుకుంది



**నర్సంపేట/నవంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):**పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన జీవనశైలిపై అవగాహన కల్పించే దిశగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందడుగు వేసింది. కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఎకో బజార్ ప్రోగ్రామ్ విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకతతో సందడిగా సాగింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే. రీనా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ఎకో క్లబ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎం. రాంబాబు సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రిన్సిపల్ మల్లం నవీన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల జీవిత విధానంలో భాగం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఎకో బజార్‌ను నిర్వహిస్తున్నాము. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పునర్వినియోగ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడమే మా లక్ష్యం” అని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన పర్యావరణ అనుకూల వస్తువులు ు జనపనార సంచులు, కాటన్ బ్యాగులు, మట్టి ప్రమిదలు, పునర్వినియోగ వస్తువులతో తయారు చేసిన అలంకరణ సామాగ్రి, ఆరోగ్యకరమైన సంప్రదాయ ఆహార పదార్థాల ప్రదర్శనలు ు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి కే. రీనా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందిస్తాయి. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం సమాజానికి మేలు చేస్తుంది” అని అభిప్రాయపడ్డారు.డాక్టర్ ఎం. రాంబాబు మాట్లాడుతూ, “పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు

# గ్రామపంచాయతీకి కంప్యూటర్ బహుకరించిన గంగుల మనోరంజన్ రెడ్డి

## ...మనోరంజన్ రెడ్డిని సన్మానించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



**స్టేషన్ ఘన్ పూర్/నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త) :**
మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు గంగుల మనోరంజన్ రెడ్డి బిజినెస్ నిమిత్తం వేరే ప్రాంతంలో ఉన్నప్పటికీ తను జన్మించిన సొంత ఊరు మీద ప్రేమతో గ్రామపంచాయతీ కార్యాలయానికి కంప్యూటర్ ను బహుకరించారు. ఇట్టి కంప్యూటర్ ను శనివారం రోజున గ్రామపంచాయతీ కార్యదర్శి నర్మద కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యుడు, సివిల్ కాంట్రాక్టర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గంగుల మనోరంజన్ రెడ్డి మాట్లాడుతూ కన్న ఊరు మీద ప్రేమతో ఊరిలో ఏం జరిగినా ఏదో తనకు తోచి నంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇప్పటివరకు ఎప్పుడూ ముందు ఉంటూ హనుమాన్ గుడి నిర్మాణా నికి, బాల వికాస వాటర్ ప్లాంట్ కు, అంతకుముందు గ్రామపంచాయతీకి సీసీ కెమెరాలు కూడా ఇప్పియడం జరిగిందని అన్నారు.ఇప్పుడు మన గ్రామపంచాయతీ కార్యాలయంకి కంప్యూటర్ బహుకరణ ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామ పంచాయతీకి కంప్యూటర్ బహుకరించినందుకు గాను గ్రామ పంచాయతీ కార్య దర్శితో పాటు,పంచాయతీ సిబ్బంది,యూత్ నాయకు లు మనోజ్ రెడ్డిని శాలువాతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మద,కారోబార్ కుమార్, మారబోయిన దశరథ ముదిరాజ్ , బూర్ శేఖర్ గౌడ్ గ్రామపంచాయతీసిబ్బంది గోవిందు నర్సయ్య, బాబు, నవీన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పు

## తల్లాడ ఆర్ఐ కాజా మొయిద్దీన్



**తల్లాడ/నవంబర్1(జర్నలిస్ట్ వార్త):**అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పు వనితల్లాడ ఆర్ఐ కాజా మొయిద్దీన్ అన్నారు.శనివారం అక్రమ రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు తాసిల్దార్ ఆదేశాల అనుసారం తల్లాల మండలంలోని వాగు పరిసర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తల్లాడ కల్లూరు మండలాల్లో రెవెన్యూలోగ్రామంలోని వాగు పై కొత్త బ్రిడ్జి కింద వాగులో ఇసుక. ఈ వాగు లో ఇసుకనుతోడి ఒడ్డుకు చేర్చి టాక్టర్ లోడ్ చేసి ఎటువంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు పేరుతో ఇసుక అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. టాక్టరు యజమానులు, ముద్దనూరు గ్రామంలో ఇసుక ట్రాక్టర్ అనుమతులు లేకుండా తిరుగుతుండటంతో పట్టుకోవడం జరిగిందన్నారు. అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై ఐదువేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని అండగా ఉంటా



**రాయపర్తి/నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏకే తండ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఎస్సై ఆత్మహత్య

**నర్సంపేట/నవంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):**
కుటుంబ కలహాలు విషాదానికి దారి తీసాయి. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న మహ్మద్ హాఫీజుద్దీన్ (60) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే... నర్సంపేట పట్టణంలోని వల్లభ్ నగర్‌లో నివాసముంటున్న హాఫీజుద్దీన్ గత నాలుగేళ్లుగా చెన్నారావుపేట, ఖానాపురం మండలాల్లో స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ పనులు ముగించుకుని సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.ఇంట్లో జరిగిన కుటుంబ వివాదంతో మనస్తాపానికి గురై రాత్రి క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.వైద్యుల సూచనల మేరకు అక్కడినుండి హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ఫిబ్రవరిలో పదవీ విరమణ పొందాల్సి ఉన్నట్లు సమాచారం. హాఫీజుద్దీన్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు




# తల్లాడలో మన్నా బైబిల్ కళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ మహోత్సవానికి ఏర్పాట్లు



**తల్లాడ/నవంబర్1(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండల పరిధిలోని అన్ని క్రైస్తవ డినామినేషన్‌ల సేవకుల సమక్షంలో మన్నా బైబిల్ కళాశాల విద్యార్థుల గ్రాడ్యుయేషన్ మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ నెల నవంబర్ 6, 2025 గురువారం సాయంత్రం 4 గంటల నుండి కళాశాల ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల డైరెక్టర్ మేకల ప్రసాద్ తెలిపారు. ఈ సంవత్సరం తర్ఫీదు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలు అందజేయనున్నారని ఆయన పేర్కొన్నారు. దేవుని కృపతో ఈ విశిష్ట కార్యక్రమం జరుగుతోందని, డినామినేషన్ భేదం లేకుండా ప్రతి సేవకుడు, సేవకురాలు తప్పక హాజరై ఈ ఆధ్యాత్మిక వేడుకలో భాగస్వాములు కావాలని ప్రేమపూర్వకంగా కోరారు.



# ధర్మసాగర్ వరద బాధిత రైతులకు భరోసా

## దేవునూరులో రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ బ్యూరో /నవంబర్1(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో ధర్మసాగర్ రిజర్వాయర్ గేట్లు ఒక్కసారిగా ఎత్తివేయబడ్డాయి దాంతో గ్రామంలోకి పెద్ద ఎత్తున వరదనీరు చేరి పంటలు రహదారులు కల్వర్టులు దెబ్బతిన్నాయి ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి శనివారం దేవునూరుకు వెళ్లి వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. మాకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లు ఎత్తివేయడం వల్లే పంటలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు దీనిపై ఎమ్మెల్యే శ్రీహరి నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని రైతులకు సమాచారం ఇవ్వకపోవడం ఎందుకు జరిగిందని ప్రశ్నించారు అదే సమయంలో రైతులకు భరోసా ఇస్తూ మీరు అధైర్యపడవద్దని ప్రభుత్వ పరంగా తప్పకుండా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పంటలు నష్టపోయిన రైతుల వివరాలు వెంటనే సేకరించాలని పశువులు చనిపోయిన రైతుల వివరాలను పశుసంవర్ధక శాఖ అధికారులు ఇవ్వాలని రిజర్వాయర్ నీరు విడుదలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు ఇక మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా కాలువలు వెడల్పు చేసే ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు వరద వల్ల దెబ్బతిన్న కల్వర్టును తక్షణమే మరమ్మత్తు చేయాలని అవసరమైతే ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టాలని తెలిపారు 15రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేయాలని శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పంచాయతీరాజ్ నీటిపారుదల పశుసంవర్ధక శాఖ అధికారులు తహసీల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ స్థానిక నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత పంటలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

## -ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి/నవంబర్1 (జర్నలిస్ట్ వార్త):** మొందా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన ఈ సమావేశంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పంటల నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి ఖచ్చితమైన నివేదిక సమర్పించాలని ఏఓలు, ఏఈఓలకు ఎమ్మెల్యే ఆదేశించారు. రైతుల సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా వరికి కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయేలా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. గత సీజన్‌లో జరిగిన అవ్యవస్థలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు హెచ్చరించారు. రైతుల పక్షాన పలు అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ "పూర్తి నివేదికను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అందజేస్తాము" అని వెల్లడించారు. సమీక్షలో వ్యవసాయ శాఖ ఏడీతో పాటు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెంతా తుఫాను బీభత్సం.. మిరప తోటలు నేలమట్టం!

## ఉద్యానవన శాఖ అధికారులు నష్టాన్ని పరిశీలించారు.





**తల్లాడ/నవంబర్ 1 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మెంతా తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న మిరప తోటలను ఉద్యానవన శాఖ హార్టికల్చర్ అధికారి హెచ్ఈఓ వినోద శనివారం పరిశీలించారు. ఈ సందర్భనలో రైతులతో పాటు బీజేపీ నాయకుడు ఆపతి వెంకట రామారావు పాల్గొన్నారు. తుఫాను తీవ్రతతో అన్నారుగూడెం, పరిసర గ్రామాల్లో మిరప తోటలు నేలమట్టమై రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆపతి వెంకట రామారావు జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్‌కు ఫోన్ ద్వారా వివరించారు. ప్రస్తుతం రైతులు కూలీలను పెట్టి తోటలను తిరిగి నిలబెట్టే పనిలో ఉన్నారని, దీంతో అదనపు ఖర్చులు మోస్తున్నారని తెలిపారు. మిరప తోటలు తిరిగి పుంజుకుంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రతి ఎకరానికి తగిన నష్టపరిహారం ప్రకటించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రైతుల సమస్యలను సానుకూలంగా విని, ప్రభుత్వానికి తక్షణ నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బీరెల్లి సామేలు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పిన్ని వీరయ్య, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్, గోవిందు బాబు, విసన్నపల్లి వెంకటి, మల్లేడి రామారావు, బట్టు జనార్ధన్, సుదర్శన్, ప్రకాశం, బీరెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనాన్ని సందర్శించిన మాదిగ మీడియా మిత్రులు



**తల్లాడ/నవంబర్ 1 (జర్నలిస్టు వార్త):** మాదిగ మీడియా మిత్రులు తల్లాడలోని నూతన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనాన్ని సందర్శించి భవిష్యత్ వినియోగంపై చర్చించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ భవనం అందుబాటులోకి రావడంతో జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేశారు. భవనంలో మౌలిక వసతుల కల్పన, భవిష్యత్ ప్రణాళిక, సామాజిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై సవివరంగా చర్చ జరిగింది. ఈ సందర్శన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు, జర్నలిస్టు వార్త ఖమ్మం బ్యూరో నారపోగు ప్రసాద్, అన్వేషణ రిపోర్టర్ రవి, జ్యోతి రిపోర్టర్ బోనాసి శ్రీనివాసరావు, ప్రజా ప్రశ్న రిపోర్టర్ నరసింహారావు, ప్రజా ప్రతిభ రిపోర్టర్ ప్రేమ్, అంబేద్కర్ కమిటీ సభ్యుడు తడికమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్స్,సత్తుపల్లి లో క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుకలు








**సత్తుపల్లి/నవంబర్ 1(జర్నలిస్ట్ వార్త):** నారాయణ స్కూల్స్, సత్తుపల్లి 2025%-%26 విద్యా సంవత్సరానికి సంబంధించిన క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో విద్యార్థి నేతలకు అధికారికంగా పదవులు అప్పగించబడ్డాయి. ఈ వేడుకకు ప్రధాన అతిథిగా ఏజి ఎం శ్రీ రాంకీ హాజరై, విద్యార్థులను స్ఫూర్తివహించేలా ప్రసంగించారు. ఆయన నాయకత్వంలో నైతిక విలువల ప్రాధాన్యతను వివరించారు. ప్రత్యేక అతిథిగా ఆర్ఎస్టి శ్రీ లక్ష్మతి పాల్గొని విద్యార్థులను ధైర్యంగా ముందడుగు వేసి బాధ్యతల్ని నిబద్ధతతో నిర్వహించాలని ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్స్, జూనియర్ హెడ్స్, క్లబ్ కెప్టెన్స్ మరియు హౌస్ ఇన్‌చార్జ్‌లకు బ్యాడ్జ్‌తో అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్, కోఆర్డినేటర్ శ్రీ ప్రవీణ్ ,వినోదలక్ష్మీ, నీలిమ,అకాడమిక్ డీన్ శ్రీ రవీంద్ర,వైస్ ప్రిన్సిపాల్స్ రమ్య ,అనూష, సాఫ్ట్‌స్కిల్ ట్రైనర్ యశ్వంత్, ఏ ఒ జగదీష్, పిఈటీ గోపిరాజు,బోధనా సిబ్బంది, ఉత్సాహభరితమైన విద్యార్థులు, సహకరించే తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ రామ్ మూర్తి ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన విద్యార్థి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు క్రమశిక్షణను పాటిస్తూ మంచి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం చివరగా విద్యార్థి నేతలు తమ బాధ్యతలను నిజాయితీగా, అంకితభావంతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేశారు.

# రాయల వారి నిశ్చయ తాంబూలాల వేడుకల్లో పాల్గొన్న తల్లాడ పాత్రికేయులు...



**తల్లాడ/నవంబర్1(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంమేజర్ పంచాయితీ ప్రముఖ గోల్డ్ షాప్ మండల అసోసియేషన్ అధ్యక్షులు రాయల గోవిందరావు- మాధవి దంపతుల కుమార్తె డాక్టర్, మౌనిక- డాక్టర్,అమర్ నాథ్ రెడ్డి ల నిశ్చయ తాంబూలాల కార్యక్రమం కల్లూరు పట్టణ నందు వై కే ఆర్ కన్వెన్షన్ హాలు నందు పెద్ద ఎత్తున అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చయ తాంబూలాలు కార్యక్రమంలో భాగంగా తల్లాడ కు చెందిన పాత్రికేయులు,జర్నలిస్ట్ వార్త ఖమ్మం బ్యూరో నారపోగు ప్రసాద్, రవి, నరసింహారావు, ప్రేమ్, నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు

# ఫీజు బకాయిల విడుదలలో జాప్యం ఎందుకు..?

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం -ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం






**హనుమకొండబ్యూరో/ నవంబర్1(జర్నలిస్ట్ వార్త):** పేద, బడుగు విద్యార్థుల చదువును ప్రభుత్వం త్యాగబలి చేస్తోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మండిపడింది. హనుమకొండ నైమ్‌నగర్‌లో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు "మా ఫీజులు మాకు చెల్లించండి" అంటూ భిక్షాటన రూపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ, "విద్యార్థులకు ఓటు హక్కు లేదని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందా..? జూబ్లీహిల్స్‌లో మీరు ఓటు ఆడుకుంటుంటే హనుమకొండలో విద్యార్థి నోట్ ఆడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది" అని తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ?8,300 కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ కారణంగా పేద విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల బకాయిలు అడుగుతుంటే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేస్తామంటూ ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమని అన్నారు. "విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ ఊరుకోదు" అని హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా విద్యార్థుల సమస్యల పరిష్కారంపై చర్చించడానికి కూడా ఆసక్తి చూపకపోవడం దురదృష్టకరమని అన్నారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోతే ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఒట్కూరి ప్రణీత్ గౌడ్, ఉపాధ్యక్షుడు కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బుజ్జి జ్యోతి, సభ్యులు జక్కుల భానుప్రసాద్, సిపతి వినయ్, చరణ్ గౌడ్, రాజు, రమేష్, రమ్య, సృజన, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్-కల్పనల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ బ్యూరో/నవంబర్1(జర్నలిస్ట్ వార్త):** హను హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన భార్యా భర్తలు ఈసంపెల్లి ప్రణయ్, కల్పనలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవాహంలో గల్లంతై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇసంపల్లి పౌలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వయసులో ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమని పేర్కొంటూ, మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ భేటీ



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. గురువారం సాయంత్రం ముంబైలో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తానని సల్మాన్ ఖాన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో వీరిద్దరి మధ్య జరిగిన చర్చల పూర్తి వివరాలు బయటకు రానప్పటికీ, తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో ఇనుమడింపజేసే అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. (తెలంగాణ రైజింగ్) అనే సందేశాన్ని ప్రపంచ నలుమూలలకూ తీసుకెళ్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం ఇది రెండోసారి. గత జులై నెలలో ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ముఖ్యమంత్రిని కలిసి, రాష్ట్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు ప్రకటించినందుకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖుల ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, రాష్ట్ర ప్రతిష్ఠను పెంచడంలో భాగంగానే ఈ సమావేశాలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# సక్సెస్ అయితే సీనియర్లకు మంచి ఆప్షనే!



సీనియర్ హీరోలకు హీరోయిన్లు ఎంపిక అన్నది ఎంత కష్టంగా మారుతుందో చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్ లాంటి స్టార్లకు హీరోయిన్లు సెట్ చేయడం ప్రతీసారి సమస్యగా మారుతోంది. దీంతో తీసుకున్న వారినే మళ్లీ మళ్లీ తీసుకోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో నయనతార, త్రిషలనే రిపీట్ చేయాల్సిన సన్నివేశం ప్రతీసారి కనిపిస్తోంది. అనుష్క లాంటి 40 ఏళ్లు దాటి నటి ఉన్నా? దర్శకులు ఎందుకనో ఆమెవైపు చూడటం లేదు. మిల్కీ బ్యూటీ తమన్నా కూడా సీరియర్లకు సై అంటున్నా? ఆమెని కూడా అశ్రద్ద చేస్తున్నారు. కన్నడిగి మరో ఆప్షన్ గా: తప్పదు అనుకుంటే? తప్ప మిల్కీ వైపు ఎవరూ వెళ్లడం లేదు. ఆమెను ఓ ఐటం భామగానే పరిమితం చేస్తున్నారు. ఆషీకా రంగనాథ్, సంయుక్తా మీనన్ లాంటి వారు మరిన్ని సక్సస్ లు అందుకుంటే? సీనియర్లకు సరితూగుతారు. ప్రస్తుతం ఈ భామలు సీనియర్లతో కొన్ని సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాళ్ల సరసన చేరడా నికి కన్నడిగి శ్రీనిధి శెట్టి కూడా సిద్దంగా ఉంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. ఏరికోరి మరీ ఎంపిక చేసారు: గురూజీ చాలా మంది భామల్ని పరిశీలించి చివరిగా ఆ ఛాన్స్ శెట్టి బ్యూటీకి ఇచ్చారు. ఈ బ్యూటీ తెలుగింట ఇప్పుడి ప్పుడే ఫేమస్ అవుతుంది. ఇటీవల రిలీజ్ అయిన %-%హిట్ 3%-% తో మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈ అమ్మడు కూడా అందాల ఆరబోత కంటే నటనకు ఆస్కారం ఉన్న పాత్రలే చేస్తుంది. గురూజీ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు పెద్ద పీట వేస్తారు. హీరోకు ధీటుగా హీరోయిన్ పాత్రలను డిజైన్ చేస్తారు. శ్రీనిధి పెర్ఫార్మర్ కావడంతో ఏరికోరి మరీ ఎంపిక చేసారు. ఆయన చేతుల్లో పడ్డ హీరోయిన్లు కూడా వెలుగులోకి వచ్చారు. గ్లామర్ పాత్రలకు నో: ఈ సినిమా హిట్ అయితే గనుక శ్రీనిధికి మంచి పేరు వస్తుంది. అవకాశాలు పెరుగుతాయి. యువ హీరోలతో పాటు, సీనియర్ హీరోలకు శ్రీనిధి మంచి ఆప్షన్ గా మారుతుంది. కెరీర్ పరంగా శ్రీనిధి గురూజీ ఇచ్చిన అవకాశాన్ని గొప్పగా భావిస్తోంది. ఇతర భాషల్లో కొన్ని చిత్రాల్లో గ్లామర్ పాత్రల్లో నటించాలని చాలా అవకాశాలు వచ్చినా? శ్రీనిధి వాటిని సున్నితంగా తిరస్కరించింది. ప్రస్తుతం తెలుగు సినిమాలపై దృష్టి పెట్టి పని చేస్తోంది.

# డాడ్ ఫ్రెండ్ ప్రోత్సాహంతో హీరోయిన్ గా!



మాలీవుడ్ బ్యూటీ మమితా బైజు టాలీవుడ్ లో సినిమాలు చేయకముందే యువతలో ఫాలోయింగ్ సంపాదించిన బ్యూటీ. మాలీవుడ్ అనువాద చిత్రం %-%ప్రేమలు%-%తోనే బోలెడంత ఫేమస్ అయిపోయింది. అప్పటి నుంచి అమ్మడికి యువతలో మంచి క్రేజ్ ఏర్పడింది. ఇటీవల రిలీజ్ అయిన డ్యూడ్ తోనూ మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇందులో అమ్మడు ప్రదీప్ రంగనాథ్ కు జోడీగా నటించి మెప్పించింది. ఈ సినిమా ఇప్పటికే 100 కోట్ల క్లబ్ లో చేరింది. తమిళ సినిమా అయినా తెలుగు ప్రేక్షకులకు బ్రహ్మరథం పట్టడంతో ఇంత పెద్ద విజయం సాధ్యమైంది. డాక్టర్ కాబోయి యాక్టర్: దీంతో మమిత పేరు మరోసారి నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. ఇక తెలుగు లో అవకాశాలు రావడం పెద్ద విషయం కాదు. ఇప్పటికే కొన్ని అవకాశాలు కూడా వచ్చినా రిజెక్ట్ చేసింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే పోషించాలి అనే కండీషన్ తో పని చేస్తుంది. ఈ నేపథ్యంలో గ్లామర్ పాత్రల్లో నటించే అవకాశాలను మమిత రిజెక్ట్ చేసినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఈ బ్యూటీ గురించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. మమితా బైజు తండ్రి డాక్టర్. సొంతంగా ఓ క్లినిక్ కూడా ఉంది. %యాశ్రీంశీ =ఘుఃం% - విశాల్ సినిమాకు డైరెక్టర్స్ అసోసియేషన్ చెక్..! బేబి డాక్టర్ గా ఫేమస్: మమిత క్లినిక్ కి వెళ్లిన సమయంలో బేబి డాక్టర్ అని పిలిచేవారట. రోగం నయం అయిన తర్వాత పేషెంట్లు తండ్రికి కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చిన వారిని చూసి ఓ కుమార్తెగా తానెంతో గర్వపడేదాన్ని అన్నారు. ఆ కారణంతో తాను కూడా తండ్రిలా డాక్టర్ అవ్వాలని కలలు కనేదట. కానీ అనుకోకుండా సినిమాల్లోకి రావడంతో ఆ కల చెదిరి పోయిందంది. 9వ తరగతి చదువుకుంటోన్న సమయంలో సర్వోపరి బాలక్కాన్ సినిమాలో నటించే అవకాశం వచ్చిందిట. ఆ చిత్రాన్ని నిర్మించేది కూడా తండ్రి స్నేహితుడు కావడంతో అవకాశం ఈజీగా వచ్చిందంది. నటిగా అమ్మడి ప్రయాణమలా: ఆ సినిమా తర్వాత ఆడిషన్ కు వెళ్లమని ప్రోత్సహించేవారుట. అలా వెళ్లడం సహా తొలి సినిమా రిలీజ్ అనంతరం చాలా అవకాశాలు వచ్చాయంది. అలా నెమ్మదిగా నటన అలవాటుగా మారిందంది. నటనంటే చిరాకు పడే మమితా నటనపై ఇష్టం పెంచుకున్నట్లు తెలిపింది. కాలక్రమంలో మ్యాకప్ అలవాటు గా మారడంతో ఇంట్లో ఉన్న సమ యంలో కూడా అప్పుడప్పుడు మ్యాకప్ వేసుకునేదట. అప్పటి నుంచి నటిగా స్థిరపడాలి అనే ఆలోచనతోనే ప్రయాణం మొదలు పెట్టినట్లు తెలిపింది. ఈ బ్యూటీ ఇప్పటి వరకూ మాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేసింది. తమిళ్ లో రెండు..మూడు సినిమాలు చేసింది. ప్రస్తుతం దళపతి విజయ్ హీరోగా నటిస్తోన్న జన నాయగన్ లోనూ నటిస్తోంది.

# హత్య చేసినా ఓకే.. కానీ అబద్ధం చెబితే ఊరుకోను: తమన్నా



ప్రముఖ నటి తమన్నా తన వ్యక్తిగత సంబంధాలు, భాగస్వామిలో ఉండాల్సిన లక్షణాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక బంధంలో తాను ఏ విషయాన్ని అస్సలు సహించలేదో స్పష్టం చేశారు. అబద్ధం చెప్పడం తనకు ఏమాత్రం నచ్చదని, దాన్ని తట్టుకోలేనని కుండబద్దలు కొట్టారు. ఇటీవల 'యువా'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ, "నాకు అబద్ధాలు చెప్పేవాళ్లను చూస్తే అస్సలు సహించలేను. ఏదైనా తప్పు జరిగినా, సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉంటాను. అవసరమైతే మీరు ఒక హత్య చేసినా దాన్ని కప్పిపుచ్చడానికి నేను సాయం చేస్తానేమో (నవ్వుతూ). కానీ, అబద్ధాలు చెప్పే వారిని మాత్రం నేను భరించలేను" అని అన్నారు. ఆమె ఇంకా వివరిస్తూ, "నా ముఖం మీదే అబద్ధం చెప్పి, దాన్ని నేను నమ్మేంత మూరు?రాలిని అని అవతలి వారు అనుకున్నప్పుడు నాకు చాలా కోపం వస్తుంది. సమస్య కేవలం అబద్ధం చెప్పడం కాదు, అవతలి వారు మనల్ని అంత తెలివితక్కువ వారని భావించడమే అసలు సమస్య" అని తమన్నా తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. గతంలో తమన్నా, నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. 2023లో 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్ సిరీస్ ప్రమోషన్ల సమయంలో వీరిద్దరూ తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించారు. తరచూ పలు కార్యక్రమాలకు, పార్టీలకు కలిసి హాజరయ్యారు. అయితే, ఇటీవలే వీరిద్దరూ విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. గతంలో ఓ ఇంటర్వ్యూలో కూడా తమన్నా మాట్లాడుతూ, తాను ఒక గొప్ప జీవిత భాగస్వామిగా మారేందుకు ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు. "ఎవరి జీవితంలోకి నేను వెళ్లినా, వారు గత జన్మలో ఏదో పుణ్యం చేసుకున్నందుకే నేను దొరికానని భావించాలి. ఆ అదృష్టవంతుడి కోసం నేను నన్ను నేను తీర్చిదిద్దుకుంటున్నాను" అని ఆమె చెప్పడం గమనార్హం. తాజా వ్యాఖ్యలతో బంధంలో నిజాయతీకి ఆమె ఎంత విలువిస్తారో స్పష్టమవుతోంది.

# ట్రంప్ ట్వీట్ ని పబ్లిసిటీకి వాడిన అడివి శేష్..!



కాదేది కవితకు అనర్హం అని అన్నట్టుగా కాదేది సినిమా పబ్లిసిటీకి అనర్హం అని మన తెలుగు యాక్టర్స్ చెబుతున్నారు. వాళ్ల వాడకం ఎలా ఉంది అంటే ఏకంగా సినిమా ప్రమోషన్ కోసం అమెరికా ప్రెసిడెంట్ ని కూడా వాడుతున్నారు. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం కోసం ఎలాంటి ప్లాట్ ఫాం ని వదలట్లేదు యాక్టర్స్. ఇంతకీ విషయం ఏంటంటే టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ లేటెస్ట్ గా అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ ని తన సినిమా ప్రమోషన్స్ కి వాడుకున్నాడు. ట్రంప్ త్వరలో జీ 2 కన్విసింగ్ ఉంటుందని ఎక్స్ లో పెట్టగా దానికి అడివి శేష్.. జీ 2 మాసివ్ ముందు డెకాయిట్ ఎక్స్ ప్లోషన్ ఉందని రిప్లై ఇచ్చాడు. అడివి శేష్ ఇచ్చిన రిప్లై ట్రంప్ చూసే ఛాన్స్ ఉండకపోవచ్చు కానీ జీ 2 అని ట్రంప్ పెట్టింది అది గూఢచారి 2 అన్నట్టు తను ఫీలి ఇలా డెకాయిట్, జీ 2ల ప్రమోషన్ ని ట్రంప్ ట్వీట్ ద్వాకా వాడటం అది కేవలం అడివి శేష్ వల్లే అయ్యింది. అడివి శేష్ ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్నాడు. అందులో ఒకటి డెకాయిట్ కాగా.. మరొకటి జీ2 అదే గూఢచారి 2. డెకాయిట్ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. ఈ సినిమాను షానీల్ డియో డైరెక్ట్ చేస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా అసలైతే డిసెంబర్ 25 క్రిస్మస్ కి రిలీజ్ అనుకున్నారు కానీ ఇప్పుడు ఆ సినిమాను మార్చి 19కి రిలీజ్ వాయిదా వేశారు.

ఇక అడివి శేష్ అండ్ టీం గూఢచారి సీక్వెల్ గా %+%2 కోసం రెండేళ్లుగా షూటింగ్ చేస్తూనే ఉన్నారు. తెలుగు తెర మీద పర్ఫెక్ట్ రా ఏజెంట్ మూవీని చూపించేలా వారి ప్రయత్నాలు జరుగుతున్నాయి. జీ 2 సినిమాలో వామిక గబ్బి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ కాబోతున్నాయి. అడివి శేష్ సినిమాలు ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తాయి. కానీ సినిమా సినిమాకు అతను తీసుకునే టైం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తుంది. ఐతే టైం తీసుకున్నా సరే మంచి అవుట్ పుట్ తో ఆడియన్స్ ని మెప్పించాలని ప్రయత్నిస్తాడు అడివి శేష్. మరి డెకాయిట్, జీ 2 ఈ రెండు సినిమాలతో అడివి శేష్ ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి.

ఈమధ్య సినిమా తీయడం కన్నా ఆ సినిమా గురించి ఆడియన్స్ లో డిస్కషన్ ఉండేలా చేయడం పెద్ద పనిగా మారింది. అందుకే మేకర్స్ సినిమా తీయడమే కాదు ప్రమోషన్స్ విషయంలో కూడా సీరియస్ ప్లానింగ్ తో వస్తున్నారు. ఎలా అయితే అడివి శేష్ ట్రంప్ ట్వీట్ కి సంబంధం లేకపోయినా కామెంట్ పెట్టాడో అలా సినిమాకు రిలేటెడ్ అయినా కాకపోయినా సందర్భాన్ని వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు.